క్లుప్తంగా

బీఎల్ సంతోష్‌ను కలిసిన 'ఏలేటి'



సంతోష్‌ను సన్మానిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బుధవారం ఢిల్లీలో బీజేపీ కేంద్ర కార్యాలయంలో జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పలు అంశాలు చర్చించారు.

మిత్రుడి కుటుంబానికి అండ



బాధితులకు నగదు అందిస్తున్న మిత్రులు

నర్సాపూర్(జి): మండలకేంద్రానికి చెందిన కొక్కుల రాము అనే యువకుడు గత నెల 19న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడితో కలిసి నర్సాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999–2000లో పదో తరగతి చదువుకున్న మిత్రులు బుధవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పోగు చేసిన రూ.58,100 నగదును బాధితులకు అందించారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు గడ్డం సురేందర్, సాదక్, మహేశ్, సురేశ్, రఘు, మధు, సాయినాథ్, తదితరులు ఉన్నారు.

డీ-28 కాలువకు మరమ్మతులు చేపట్టాలి

ఖానాపూర్: మండలంలోని సింగాపూర్, రాజూరా, బావాపూర్(ఆర్) గ్రామాల్లోని రైతుల చేన్లకు సాగు నీరు అందించే డీ–28 కాలువకు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. బుధవారం దెబ్బతిన్న కాలువను రైతులు పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలతో కాలువకు మూడు చోట్ల భారీ గండ్లు ఏర్పడినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. దీంతో కాలువ పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నామని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు రాజు, సత్యనారాయణ, రవి, లింగన్న, శ్రీనివాస్, రాములు, మల్లేశ్, నరేశ్, నర్సయ్య, తదితరులున్నారు.

నోట్‌బుక్‌లు పంపిణీ

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మాఅమ్మ–నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు రాజు, వీవీ మహేశ్, గంగాధర్ ఉన్నారు.

వర్షంతో రైతులకు కష్టం



పొట్టపెల్లి వద్ద తడిసిన ధాన్యం

లక్ష్మణచాంద: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిసింది. దీంతో రైతులు ఇబ్బంది పడ్డారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడం కష్టమవుతుందని.. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

'తొలిమెట్టు'పై శిక్షణ

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో తొలిమెట్టుపై స్కూల్ కాంప్లెక్స్‌లోని ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎంఓ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని సూచించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు పాఠశాలలో నెలకొన్న సమస్యల వివరాలను తెలపాలన్నారు. కార్యక్రమంలో సీపీడీ సభ్యులు వనజ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, పీజీహెచ్‌ఎంలు హన్మండ్లు, నరేశ్, సీఆర్పీ పోతన్న, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

భైంసా: ముధోల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మైసాజీ మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు చేపట్టే కార్యక్రమాలను వివరించారు. మండలంలోని అన్ని పాఠశాలల పరిధిలోని ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంవోలు నర్సయ్య, వనజ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమీర్ కుస్రు, నరసింహచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి



సోన్: న్యూవెల్మల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని న్యాయవాద పరిషత్ ప్రధాన కార్యదర్శి షేర్ నరేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. న్యాయవాద పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు నూనె గంగాధర్, రమణ, రాజు, వంశీకృష్ణ న్యాయవాదులు లింగయ్య, రమణ, అర్చన, నివేదిత తదితరులున్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో.

నిర్మల్‌లోని ధర్మసాగర్ మినీ ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ముడుసు సత్యనారాయణ, కౌన్సిలర్లు ముజ్జు చౌస్, పోశెట్టి, శ్రీకాంత్, లక్ష్మణ్, రాజేశ్వర్, దేవేందర్, శివభూపతి, సంజీవ్ పాల్గొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మినీ ట్యాంక్ బండ్‌పై అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మార రాజన్న, జిల్లా ఇన్‌చార్జి నెర రాజన్న, లింగన్న, సోమన్న పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని బెంబర గ్రామంలోని బౌద్ధవిహార్‌లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ నాయకులు ఆనంద్‌రావ్ బన్సోడే, నాయకులు ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శంకర్ చంద్రే, ప్రసంజిత్ అగ్రే, గంగాధర్ దగడే, లక్ష్మణ్ వాడేకర్, దళితానంద్, శ్రీకాంత్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: మండలవ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు తక్కల రమణారెడ్డి, ఎంపీటీసీ గంగవ్వ ముత్యంరెడ్డి, సర్పంచ్ జంగం వీరేశ్, శైలేశ్వర్, మెట్టు రాజు, మహిపాల్ రెడ్డి, విజయ్, రవి, సుభాష్, విలాస్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ అడ్వాల పద్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్యాల్, మునిపెల్లి, కనకాపూర్, తిర్పెల్లి, పీచర, చామన్‌పెల్లి, పొట్టపెల్లి (కే), పార్‌పెల్లి, ధర్మారం తదితర గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డి, అడ్వాల రమేశ్, సురేశ్, శ్రీకాంత్, ముత్యం, రాజేశ్వర్, రాజు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ పరిమిల్ బౌమిక్, ఎస్సై లింబాద్రి, రాజేశ్వర్, రాజగంగన్న, శంకర్, శ్యామ్, సతీశ్, సత్యం, ఖలీల్, సంతోశ్, రాజన్న తదితరులున్నారు.

కడెం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అలెగ్జాండర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, ఎంపీటీసీ సభ్యుడు రమేశ్, కమలాకర్, మల్లేశ్, భూషణం ఉన్నారు.

సోన్: మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. న్యూవెల్మల్‌లో నిర్వహించిన సర్పంచ్ అంకం గంగామణి, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు బొండ భోజన్న, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, ఉపసర్పంచ్ గడ్డం స్వామి, ఎంపీటీసీ నాగయ్య, రాజేశ్వర్, సాగర్, రవి, సురేందర్ పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత, బహుజన నాయకులు లస్మన్న తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, జెడ్పీటీసీ చిన్నరామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, దళితసంఘం నాయకులు దత్తురాం, శ్రీధర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని అందాకూర్‌తోపాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



నర్సాపూర్(జి)లో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

భైంసా: ముధోల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీయ బౌద్ధ మహాసభ పదాధికారులు గంగాధర్ చందనే, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మోహన్, దశరథ్, రమేశ్ పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. సారంగపూర్‌లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌తోపాటు నాయక్‌పోడ్ సంఘం నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సారంగాపూర్ ఎంపీటీసీ పద్మ, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు నాగయ్య ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని రేవోజీపేట, బుట్టాపూర్, దస్తురాబాద్, మున్యాల, గొడిసిర్యాల గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు శైలేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశ్, నర్సయ్య, ఆనంద్ ఉన్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంతోపాటు ధర్మోర, పంచగుడి, రాజూర, మన్మద్ రాయపూర్‌కాండ్లీ, అబ్దుల్లాపూర్, వట్టోలి, పిప్రి, లోకేశ్వరం, బిలోలి తదితర గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్, వైస్‌ఎంపీపీ రాజునాయక్ తదితరులున్నారు.



దిలావర్‌పూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు



ఖానాపూర్‌లో నాయకులు, అధికారుల నివాళి



భైంసాలో అంబేద్కర్ విగ్రహం వద్ద..



లక్ష్మణచాంద: చామన్‌పెల్లిలో..



నిర్మల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు



కడెంలో నివాళులర్పిస్తున్న అధికారులు, నేతలు



భైంసారూరల్: తిమ్మాపూర్‌లో నేతల నివాళి



లోకేశ్వరం: మన్మద్‌లో నాయకుల నివాళి



కుంటాల మండలం అందాకూర్‌లో..



తానూరు: బెంబరలో నాయకుల నివాళి

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

భైంసా: ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో సురేశ్‌బాబు తనిఖీ చేశారు. ఐదేళ్లలోపున్న చిన్నారులు కేంద్రాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కేంద్రం పరిధిలో గర్భిణులు, బాలింతల వివరాలు తెలుసుకున్నారు. వారి వెంట ఏపీవో శిరీష తదితరులున్నారు.

బాధ్యతగా మొక్కలు పెంచాలి

కుంటాల: హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీల్లో బాధ్యతగా మొక్కలు పెంచాలని డీఎల్పీవో శివకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అందాకూర్ నర్సరీని పరిశీలించారు. రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్డు, వైకుంఠ ధామం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపీవో రహీం, ఏపీవో గట్టుపల్లి నవీన్, పంచాయతీ కార్యదర్శి రమ్య, ఎఫ్‌ఏ భోజన్న తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి



కళేబరం వద్ద బాధితుడు

లక్ష్మణచాంద: విద్యుత్‌షాక్‌తో గేదె మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని మాచాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామంలోని మేకల ఆశన్నకు చెందిన గేదె ఉదయం మేత కోసం బయటకు వెళ్లింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేస్తుండగా ఒక్కసారిగా షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ.50 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

బన్నపల్లిలో..



కళేబరం వద్ద సక్కారాం

దిలావర్‌పూర్: మండలంలోని బన్నపల్లి గ్రామంలో సత్యం సక్కారాం అనే రైతుకు చెందిన గేదె బుధవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఉదయం మందలోకి వెళ్లిన గేదె శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. గేదె విలువ రూ.65వేలు ఉంటుందని.. సంబంధిత అధికారులు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

ఆర్థికాభివృద్ధిలో అతివలు

- మహిళా సంఘాలకు సులభంగా బ్యాంకు రుణాలు
- చిరువ్యాపారాలతో స్వయంఉపాధి పొందుతున్న సభ్యులు
- కిస్తీలు చెల్లిస్తూ కుటుంబానికి అండగా ఉంటున్న వైనం



ధర్మోరలో వీవో సంఘ సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో మల్లేశ్

లోకేశ్వరం: స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు స్వయంఉపాధి పొందుతూ ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారు. ప్రభుత్వం వారికి ఎలాంటి పూచీకత్తు లేకుండా అందిస్తున్న బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారు. రుణాలతో ఏర్పాటు చేసుకున్న చిరువ్యాపారులతో ఆదాయం గడిస్తూ కుటుంబపోషణకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. నెలవారీ వాయిదాలను క్రమపద్ధతిలో చెల్లిస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

లోకేశ్వరం మండలంలో 9,327మంది సభ్యులు..

లోకేశ్వరం మండలంలో 39 గ్రామైక్య సంఘాలు(వీఓ) ఉన్నాయి. వీటి పరిధిలో 807 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఒక్కో గ్రామైక్య సంఘం 10 నుంచి 30 వరకు స్వయం సహాయక సంఘాలుంటాయి. ఒక్కో స్వయం సహాయక సంఘంలో 10 నుంచి 15 మంది మహిళలు సభ్యులుగా ఉంటారు. మండలంలోని ఆయా సంఘాల్లో 9,327 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘాలకు ప్రభుత్వం ఏటా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను అందిస్తోంది. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో లక్ష్యం నిర్దేశించి.. వాటిని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

రూ.20 కోట్లు అందజేత..

2022–23 ఆర్థిక సంవత్సరంలో 663 సంఘాల సభ్యులకు రూ.29 కోట్ల రుణాలను అందించారు. 2023–24లో రూ.22 కోట్ల లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 431 స్వయం సహాయక సంఘాలకు రూ.20 కోట్లను రుణాలుగా అందజేశారు. తీసుకున్న రుణాలను సభ్యులు చిన్నవ్యాపారాలు ఏర్పాటు చేసుకొని సకాలంలో కిస్తీలను చెల్లిస్తున్నారు. దీంతో బ్యాంకులు సైతం సభ్యులకు రుణాలిచ్చేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. అత్యధికంగా మండలంలోని నగర్ గ్రామంలో 17 స్వయం సహాయక సంఘాల్లోని 105 మంది రూ.1కోటి 17లక్షలను రుణాలుగా పొందారు.

సెర్ప్ సిబ్బంది సంఘాలకు కావాల్సిన రుణాలను సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకు సిబ్బందిని సంప్రదించి వారికి కావాల్సిన రుణం ఖాతాల్లో జమయ్యేలా చూస్తున్నారు. నెలాఖరులోగా నిర్దేశించుకున్న లక్ష్యం చేరుకునే అవకాశం ఉంది.

రుణాలతో స్వయంఉపాధి..

బ్యాంకు రుణాలు పొందిన పలువురు సభ్యులు చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ కుటుంబపోషణకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. కుట్టు, అల్లికలు, పచ్చళ్లు, విస్తరాకుల తయారీ, పేపర్ గ్లాసులు, ప్లేట్ల తయారీ వంటి రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. మరికొందరు పాడి పశువుల కొనుగోలు, ఇంటి వద్దనే కిరాణంతోపాటు గాజులు, స్టేషనరీ నిర్వహిస్తూ ఆర్థికంగా ముందుకు సాగుతున్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా బ్యాంకు సిబ్బంది సైతం రుణాలను నేరుగా సభ్యుల ఖాతాల్లోనే జమ చేస్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో తమ లావాదేవీలను సభ్యులు చూసుకోవచ్చు.

నేరుగా ఖాతాలోనే జమ



బ్యాంకు రుణాలతోనే సంఘంలోని సభ్యులకు మేలు జరుగుతుంది. నేరుగా రుణాలను సభ్యుల ఖాతాలోనే బ్యాంకు సిబ్బంది జమ చేస్తారు. సభ్యులు కూడా రుణాలకు సంబంధించిన వాయిదాలను సకాలంలో చెల్లిస్తున్నారు.

– మల్లేశ్, లోకేశ్వరం ఏపీవో

కిరాణం ఏర్పాటు చేసుకున్నాం..



మండల కేంద్రంలోని స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిని. సంఘం ద్వారా బ్యాంకు నుంచి రూ.1.50 లక్షలు రుణం తీసుకొని ఐదేళ్ల కిందట కిరాణ దుకాణం ఏర్పాటు చేసుకున్నాం. నెలవారీ కిస్తులు చెల్లిస్తున్నా. నా భర్త పోశెట్టి, కుమారుడు సూర్య సాయంతో దుకాణం నిర్వహిస్తున్నా. ఖర్చులు పోను నెలకు రూ.15 వేల వరకు మిగులుతున్నాయి.

– భూలక్ష్మి, లోకేశ్వరం


కుటుంబ పోషణకు ఇబ్బంది లేదు



వెన్నెల స్వయం సహాయక సంఘం సభ్యురాలిగా రూ.2.50 లక్షలు బ్యాంకు రుణం తీసుకున్నా. గాజులు, డ్రెస్ మెటీరియల్ వస్తువుల దుకాణం ఏర్పాటు చేశా. మరోవైపు దుస్తులు కుడుతూ ఆదాయం పొందుతున్నా. ప్రస్తుతం కుటుంబ పోషణకు ఇబ్బంది లేదు. సకాలంలో వాయిదాలు కూడా చెల్లిస్తున్నాం.

– కోటేశ్వరి, అబ్దుల్లాపూర్

గతంలో అప్పు తెచ్చుకునేవాళ్లం



గతంలో అవసరాలకు డబ్బు అందక అధిక వడ్డీకి అప్పులు తెచ్చుకునేవాళ్లం. ప్రస్తుతం బ్యాంకు రుణాలతో స్వయంఉపాధి ఏర్పాటు చేసుకున్నాం. దీంతో ప్రస్తుతం చేతుల్లో డబ్బులుంటున్నాయి.

– అనిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు

జిల్లాతో రేవంత్ అనుబంధం

- పీసీసీ చీఫ్‌గా నిర్మల్‌లో తొలిప్రోగ్రాం..
- బాసర ట్రిపుల్‌ఐటీ గోడ దూకి వెళ్లి..
- గతంలోనూ పలుమార్లు జిల్లాకు..



అడ్డుకుంటున్న ట్రిపుల్‌ఐటీ పోలీసులు(ఫైల్)

నిర్మల్: మరికొన్ని గంటల్లో తెలంగాణ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న ఎనుముల రేవంత్‌రెడ్డికి నిర్మల్ జిల్లాతో కొంత అనుబంధం ఉంది. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటి నుంచి జిల్లా నాయకులతో టచ్‌లో ఉన్నారు. పలు సందర్భాల్లోనూ జిల్లాకు వచ్చారు. ఆందోళనలు, ఉద్యమాలు, ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. తాజాగా జరిగిన ఎన్నికలకు సంబంధించి నిర్మల్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిగా తొలిసారి..

రెండేళ్ల కిందట ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత రేవంత్‌రెడ్డి తన తొలి కార్యక్రమాన్ని నిర్మల్‌లోనే నిర్వహించారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన భారీ ఆందోళనకు హాజరయ్యారు. అప్పుడు ప్రస్తుత నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్‌గా ఉన్నారు. 'ఏలేటి' చేపట్టిన భారీ కార్యక్రమంలోనే రేవంత్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్ పక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నిర్మల్ గడ్డపై నుంచి మొదలుపెట్టిన పోరాటాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదాకా కొనసాగిస్తామన్నారు. అదేరీతిలో ఆయన పోరాటాన్ని కొనసాగించారు. ఇటీవల ఎన్నికల సభకు వచ్చినప్పుడు ఇదే విషయాన్ని రేవంత్ గుర్తు చేయడం గమనార్హం.

ట్రిపుల్‌ఐటీ గోడ దూకి..

తమ సమస్యలను పరిష్కరించాలంటూ 2022 జూన్–జులైలో కొన్ని వారాలపాటు బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఆందోళన చేశారు. వారిని బయటకు రానివ్వకుండా.. బయట ఉన్నవారిని లోపలికి వెళ్లనివ్వకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వారికి మద్దతుగా ఏయే నాయకుడినీ లోపలికి అనుమతించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో 2022 జూన్ 17న పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి ట్రిపుల్‌ఐటీ విద్యార్థులను కలిసేందుకు బాసర బయలుదేరారు. ఆయనను కామారెడ్డి జిల్లాలోనే అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేశారు. కానీ.. రేవంత్‌రెడ్డి వారిని తప్పించుకున్నారు. హైవేపైనుంచి కాకుండా వివిధ మండలాలు, గ్రామాల మీదుగా బాసర చేరుకున్నారు. ట్రిపుల్‌ఐటీ వెనుక వైపు నుంచి కాస్త దూరం ట్రాక్టర్‌లో ఆపై పంట పొలాల్లో నడుచుకుంటూ వచ్చి క్యాంపస్ గోడ ఎక్కి లోపలికి దూకారు. సీసీ కెమెరాల్లో గమనించిన పోలీసులు.. విద్యార్థుల వద్దకు దూసుకెళ్తున్న రేవంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని, మళ్లీ గేటుద్వారా బయటకు పంపించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విద్యార్థులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంలో ఈ సంఘటనల గురించి జిల్లావాసులు చర్చించుకుంటున్నారు. తమ ట్రిపుల్‌ఐటీ సమస్యలను సీఎం అయిన తర్వాత రేవంత్‌రెడ్డి పూర్తిగా పరిష్కరిస్తారని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ముధోల్ ఎమ్మెల్యే పూజలు

దిలావర్‌పూర్: మండలంలోని కదిలి అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీమతాన్నపూర్ణ పాప హరేశ్వరాలయంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్ బుధవారం పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు పంచాక్షరి, అమ్మవారి పరిచారిక పూజారి శంకర్ స్వాగతం పలికారు. ఈసందర్భంగా పాపహరేశ్వరునికి అభిషేకం చేసి తీర్థప్రసాదం స్వీకరించారు. ఆయన వెంట యువజన సభ్యులు ఉన్నారు.

సన్మానం

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. బుధవారం పాఠశాలలో అరవింద్‌కుమార్, సుధారాణి, లింబవ్వ, సి. శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, పీడీ వెంకటరమణను సన్మానించారు.